# గ్రాడ్యుయేషన్‌తో పాటు ఐఏఎస్‌కు శిక్షణ




ఒప్పందం చేసుకుంటున్న ఏపీ వీఐటీ, ఏకేఎస్, ఐఏఎస్ అకాడమీల ప్రతినిధులు

**తుళ్ళూరు, న్యూస్‌టుడే:** డిగ్రీతో పాటు విద్యార్థులకు ఐఏఎస్ శిక్షణ ఇచ్చేందుకు వీఐటీ (ఏపీ) విశ్వవిద్యాలయం, ఏకేఎస్ ఐఏఎస్ అకాడమీల మధ్య గురువారం హైదరాబాదులోని సంస్థ కార్యాలయంలో ఎంవోయూ కుదిరినట్లు వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎస్వీ కోటారెడ్డి తెలిపారు. ఐఏఎస్ శిక్షణ విద్యార్థులకు ఎంతో ప్రయోజనం కలిగిస్తుందని, వారి డిగ్రీ పూర్తయ్యేసరికి సివిల్ సర్వీసులు, అనుబంధ స్థానాలకు సిద్ధంగా ఉంటారని చెప్పారు. సమగ్ర ఐఏఎస్ శిక్షణ డ్యూయల్ డిగ్రీ కార్యక్రమం కోసం విద్యార్థులు ఎక్కడెక్కడికో వెళ్లాల్సిన అవసరం ఉండదన్నారు. ఏకేఎస్ ఐఏఎస్ అకాడమీ సీఈవో శశాంక్ మాట్లాడుతూ పోటీ పరీక్షలైన సివిల్ సర్వీసులు, యూపీఎస్సీ పరీక్షల్లో విద్యార్థులు రాణించడానికి బెంచ్ మార్కుగా ఉండాలనే తమ అకాడమీని స్థాపించడం జరిగిందన్నారు. వీఐటీ (ఏపీ) విశ్వవిద్యాలయంతో ఎంవోయూ కుదుర్చుకోవడం వల్ల విద్యార్థులకు ప్రారంభ దశలోనే సమర్థవంత అభ్యాసానికి రోడ్ మ్యాప్ అందించడానికి వీలవుతుందన్నారు. కార్యక్రమంలో వీఐటీ (ఏపీ) రిజిస్ట్రార్ డా.సీఎల్వీ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.